సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

శుక్రవారం। 24। ఫిబ్రవరి। 2023



నిత్యాన్నదానానికి విరాళం


మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి సన్నిధిలో నిత్యాన్నదానం ట్రస్టుకు శ్రీరామచంద్రమూర్తి, నాగమణి దంపతులు (పి.గన్నవరం) రూ.50,116 విరాళం అందించారు.



'ఈనాడు' రాతలపై ఆగ్రహ జ్వాలలు

రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపైనా, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపైనా తప్పుడు రాతలు రాస్తున్నారంటూ 'ఈనాడు' దినపత్రిక ప్రతులను వైఎస్సార్ సీపీ నేతలు దహనం చేశారు. - 8లో▸

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు గురువారం 6,895 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,030, మధ్య డెల్టాకు 1,325, పశ్చిమ డెల్టాకు 3,540 క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 8.10 అడుగులకు చేరింది.

న్యూస్‌రీల్

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ



ప్రతిభ కనబరచిన భాగ్యశ్రీ

తాళ్లరేవు: కాకినాడలో గురువారం జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తమ విద్యార్థి చెక్కా భాగ్యశ్రీ ప్రతిభ చూపినట్టు చినబొడ్డు వెంకటాయపాలెం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కేఆర్‌కే సాయిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని ప్రదర్శించిన స్మోకింగ్ ఈజ్ ఇంజూరియస్ టూ హెల్త్ అనే ఎగ్జిబిట్ ప్రథమ స్థానం సాధించినట్టు పేర్కొన్నారు. పి.మల్లవరంలో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరచిన భాగ్యశ్రీ, జిల్లా స్థాయి పోటీలలో కూడా సత్తా చాటినట్టు తెలిపారు. విద్యార్థిని, గైడ్ టీచర్ నాగమణిని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

లోకేష్ పాదయాత్ర జబర్దస్తను మించిపోయింది

మాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ అమ్మాజీ

తుని: జననేత జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తే ఊరువాడా, పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ తరలివచ్చి నీరాజనం పడితే, నారా లోకేష్ పాదయాత్ర జబర్దస్త్ కామెడీ షోను మించిపోయిందని రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ అన్నారు. ఎస్.అన్నవరంలోని మంత్రి రాజా క్యాంపు కార్యాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడి తనయుడు లోకేష్ రాజకీయ వారసుడు అవుతాడని టీడీపీ భావించిందని, ఇందుకు భిన్నంగా లోకేష్ కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. జబర్దస్త్ షో టీవీలో వస్తుంటే అందరూ సరదా కోసం చూసేవారని, లోకేష్ పాదయాత్ర దానిని మించి పోయిందన్నారు. అధికారంలోకి వస్తే ఇది చేస్తామని చెప్పకుండా జోకర్ మాదిరిగా వ్యవహరించడం రాజకీయ పరిజ్ఞానం లేదని చెప్పడానికి నిదర్శనమన్నారు.

ఆహ్లాదానికి హామీ

కొత్తపేట మండలం బిళ్లకుర్రులో ఆధునీకరించిన చెరువు



- చెరువుల పూడికతీతకు 'అమృత సరోవరం'
- ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో ఆధునీకరణ
- 78 పనులకు రూ.6.58 కోట్లతో ప్రతిపాదనలు
- రూ.5.90 కోట్లతో 71 చోట్ల అనుమతి

సాక్షి అమలాపురం: దశాబ్దాలుగా పూడుకుపోయి చిక్కి శల్యమవుతున్న గ్రామీణ చెరువుల ఆధునీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద 'అమృత సరోవరం'లో చెరువుల్లో పూడిక తొలగింపు, గట్లను పటిష్టం చేయడం, వాటిపై మొక్కలను పాతడం, సిమెంట్ బెంచీలు వేసి ఆహ్లాదకరంగా మార్పులు చేసేందుకు శ్రీకారం చుట్టారు. వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం కూడా చేపడుతున్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి చెరువులు, రజక చెరువులను ఆధునీకరిస్తున్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించడంతోపాటు గ్రామాల్లో ఉన్న చెరువులను సుందరీకరించాలనే లక్ష్యంతో ఈ పనులు జిల్లాలో ఆరంభించారు. గత వేసవిలో కొన్ని చెరువుల ఆధునీకరణ పూర్తి కాగా, వర్షాల వల్ల పనులు ఆలస్యమయ్యాయి. చెరువుల్లో నీటిని తోడి పని ప్రారంభించాలనుకున్నా కాలువల నుంచి, చేల నుంచి నీరు చేరడంతో వచ్చే వేసవిలో కాలువలు కట్టివేసిన తరువాత పూర్తిస్థాయిలో పనులు ప్రారంభించాలని డ్వామా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

జిల్లాలో అమృత సరోవరం ప్రగతి ఇలా..

అమృత సరోవరం పథకంలో జిల్లాలో 80 చెరువులను ఆధునీకరించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. దీనిలో 78 చెరువులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) గుర్తించి రూ.6,58,25,000కు ప్రతిపాదనలు పంపించింది. మరో రెండు చెరువులను గుర్తించాల్సి ఉంది. డ్వామా అధికారులు పంపిన ప్రతిపాదనలో 71 చెరువుల ఆధునీకరణ పనులకు అనుమతి వచ్చింది. వీటి విలువ రూ.5,90,70,000. ఇంకా రూ.67,55,000 విలువ చేసే పనులకు అనుమతి మంజూరు చేయాల్సి ఉంది. ప్రభుత్వం అంగీకరించిన పనుల్లో ఇప్పటి వరకు 11 చెరువుల ఆధునీకరణ పూర్తి కాగా, 20 చెరువుల పనులు జరుగుతున్నాయి. వీటి విలువ రూ.88,07,000. ఒక్కొక్క చెరువు ఆధునీకరణకు రూ.3 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు.

నియోజకవర్గాల వారీగా..

నియోజకవర్గం	మంజూరైన చెరువులు	పనులు జరుగుతున్నవి	పనులు పూర్తయినవి	పనులు మొదలు కావల్సినవి
కొత్తపేట	6	2	1	3
మండపేట	9	5	3	1
రామచంద్రపురం	5	4	1	0
రాజోలు	12	5	0	7
పి.గన్నవరం	15	3	3	9
అమలాపురం	11	0	1	10
ముమ్మిడివరం	13	1	2	10

కాలువలు కట్టిన తరువాత పూర్తిస్థాయిలో



అమృత సరోవరం పనులు డెల్టా కాలువలు కట్టిన తరువాత పూర్తిస్థాయిలో చేపడతాం. ఉపాధి కూలీలతో పనులు చేయించడంతోపాటు పంచాయతీ లేదా స్థానికంగా ఉన్న దాతల సహకారంతో ట్రాక్ నిర్మాణం, సుందరీకరణ పనులు చేస్తున్నాం. వేసవిలో మొత్తం పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

- ఎస్.మధుసూదనరావు, డ్వామా పీడీ



కపిలేశ్వరపురంలో అమృత సరోవరంలో చెరువుల తవ్వకం



అంబాజీపేట మండలం ఇసుకపూడిలో ఆధునీకరించి... ఆహ్లాదకరంగా తయారు చేసిన చెరువు

శివార్లకు సాగునీరు

ఆర్డీఓ ముక్కంటి



మాచవరంలో వరి పంటను పరిశీలిస్తున్న ఆర్డీఓ ముక్కంటి

అంబాజీపేట: శివారు ప్రాంత భూములకు సాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని, అందుకు రైతులు సహకరించాలని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి అన్నారు. 180 ఎకరాలకు సాగునీరు అందడం లేదని, స్పందనలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మాచవరం, ముంగండలలో వరి చేలను ఆర్డీఓ గురువారం పరిశీలించి రైతులతో చర్చించారు. ప్రస్తుత వంతులవారీ విధానం సమయాన్ని రెట్టింపు చేస్తేనే పంట పొలాలు తడుస్తాయని ఆర్డీవోకు రైతులు వివరించారు. తక్షణమే సాగు నీరు ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరారు. దీనిపై ఆర్డీఓ ముక్కంటి, ఇరిగేషన్ ఏఈ డీ.ఎస్.సుందరసింగ్ మాట్లాడుతూ ఇంజన్ల ద్వారా నీటిని తోడుకునేందుకు ఎకరానికి ఆరు తడులకు సంబంధించి నగదును రైతులకు అందజేస్తామన్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి రైతులకు నగదును అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శివారు ప్రాంతాలకు సాగు నీరు వచ్చేలా పంట కాలువలను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏఓ సీహెచ్‌డీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రత్నగిరికి భక్తుల తాకిడి

సత్యదేవుని దర్శించిన 30 వేల మంది

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది. సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించి పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి సన్నిధికి తరలివచ్చారు. సత్యదేవుని సన్నిధిలో బుధవారం రాత్రి 50 వివాహాలు జరిగాయి. ఈ నవదంపతులతో పాటు ఇతర ప్రాంతాల్లో వివాహాలు చేసుకున్న వారు సత్యదేవుని వ్రతాలాచరించి స్వామిని దర్శించుకున్నారు.

ఆస్తి విలువ పెరిగేలా ఆమె స్థలానికి రోడ్డు

సీఎం కార్యాలయం వద్ద ఆత్మహత్యకు యత్నించిన ఆరుద్రకు ప్రభుత్వ సాయం



ఆరుద్ర స్థలానికి మున్సిపాలిటీ వేస్తున్న రోడ్డు

అమలాపురం టౌన్: ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద గతంలో ఆత్మహత్యాయత్నం చేసుకున్న అమలాపురానికి చెందిన రాజులపూడి ఆరుద్ర అనే మహిళ సమస్య పరిష్కరించేందుకు సహకరిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు గురువారం తెలిపారు. పట్టణంలోని గొల్లగూడెంలో ఆమెకు ఉన్న స్థలం అమ్మకం విషయంలో సహకరించమని కలెక్టర్ శుక్లా.. కమిషనర్ నాయుడు, తహసీల్దార్ శ్రీపల్లవిని ఆదేశించారు. స్థలాన్ని అమ్మేందుకు కొనుగోలుదారులతో కూడా అధికారులు మాట్లాడారు. ఆమె ఇంటికి కమిషనర్, తహసీల్దార్ స్వయంగా వెళ్లి ఆమెతో స్థలం అమ్మకం గురించి చర్చించారు. ఆమె కుమార్తె అనారోగ్యానికి చికిత్స ఖర్చుల కోసం ఇబ్బంది పడుతోంది. ఆమె పరిస్థితిని కళ్లారా చూసిన అధికారులు ఉమ్మడి ఆస్తిలోని స్థలాన్ని గుర్తించారు. ఆ స్థలానికి ఆస్తి విలువ పెంచేందుకు ప్రభుత్వ ఖర్చులతో అక్కడ రోడ్డు నిర్మాణానికి బుధవారం చర్యలు చేపట్టినట్లు కమిషనర్ నాయుడు తెలిపారు. రోడ్డు నిర్మాణం వల్ల ఆ స్థలానికి మంచి ధర పలికేలా అవకాశం వచ్చిందన్నారు. స్థలం అమ్మే వరకూ ఆమెకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూర్తిగా సహకరిస్తామని కమిషనర్ చెప్పారు.

కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్‌కు నిధులివ్వండి

కేంద్రమంత్రికి ఎంపీ అనురాధ వినతిపత్రం



కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీ అనురాధ

అల్లవరం: కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా నిధులు విడుదల చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని ఎంపీ అనురాధ కోరారు. న్యూఢిల్లీలో ఆయన కార్యాలయంలో బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఎంపీ అనురాధ మాట్లాడుతూ కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ జిల్లా వాసుల చిరకాల వాంఛని, ఈ రైల్వేలైను విజయవాడ, విశాఖ ఇండస్ట్రియల్ కారిడార్‌కు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుందన్నారు. కాకినాడ-విజయవాడ నగరాల మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని కేంద్రమంత్రికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సాగరమాల, కోస్టల్ కారిడార్ ప్రాజెక్టులకు కాకినాడ, మచిలీపట్నం ఓడరేవుల అనుసంధానానికి ఈ లైన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ రైల్వేలైన్ పూర్తి అయితే కేజీ బేసిన్‌లో లభించే చమురు నిక్షేపాల రవాణాకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. చమురు నిక్షేపాలతో పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందన్నారు. రైలు మార్గంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగవుతుందని, వ్యవసాయ, ఆక్వా, కొబ్బరి ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు రవాణా చేయవచ్చునని సూచించారు. అమలాపురం, కోటిపల్లి, అంతర్వేది, ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధిని సాధిస్తాయన్నారు. కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్‌పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో కేంద్ర మంత్రి చొరవ తీసుకోవాలని ఎంపీ అనురాధ కోరారు. ఈ రైల్వేలైన్ నిర్మాణం కోసం పలుమార్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని, ఈ విషయంపై త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారని ఎంపీ అనురాధ తెలిపారు.

మాక్ డ్రిల్లు.. గుండెఝల్లు

- కోరమాండల్ కర్మాగారంలో అమ్మోనియా లీకైతే?
- ఆగమేఘాలపై నియంత్రణ చర్యలు
- పునరావాస కేంద్రానికి జనాల తరలింపు
- ఉదయం 8.30 నుంచి 11.30 వరకు నిర్వహణ



అమ్మోనియా లీకేజీ వద్ద వాటరింగ్

కాకినాడ రూరల్: వలసపాకల వద్ద గల కోరమాండల్ కర్మాగారంలో అమ్మోనియా గ్యాస్ లీకైతే ఏర్పడే భయానక పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందో మాక్ డ్రిల్ ద్వారా డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ కళ్లకు కట్టింది. ఒళ్లు గగుర్పొడిచే ఆ వాతావరణాన్ని సృష్టించి, ప్రమాదాన్ని నివారించే తీరును గురువారం ప్రదర్శించింది.

మాక్ డ్రిల్ విజయవంతం : కలెక్టర్ కృతికా శుక్లా

కోరమాండల్ కర్మాగారంలో ఎన్‌డీఎంఏ, ఎస్‌డీఎంఏ మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్‌డ్రిల్ విజయవంతంగా నిర్వహించామని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. మాక్ డ్రిల్ అనంతరం ఆమె కోరమాండల్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ మాక్ డ్రిల్‌ను విపత్తు నిర్వహణ, ఫ్యాక్టరీస్, రెవెన్యూ, పోలీస్, కాలుష్య నియంత్రణ, పురపాలక, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక అధికార విభాగాల అధికారుల సమన్వయంతో నిర్వహించామన్నారు. కోరమాండల్‌లో కంపెనీ కార్యకలాపాల కోసం నాలుగు ట్యాంకుల్లో 24వేల మెట్రిక్ టన్నుల అమ్మోనియా నిల్వ ఉందన్నారు. ఒకవేళ ప్రమాదవశాత్తు లీకైతే యుద్ధ ప్రాతిపదికన తీసుకోవల్సిన చర్యలపై డ్రిల్ నిర్వహించామన్నారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రమాదభరితమైన కంపెనీలు ఉన్నాయని వీటి లో మార్చి నెలాఖరు నాటికి మాక్ డ్రిల్ పూర్తి చేయిస్తామన్నారు. తద్వారా వాస్తవంగా ప్రమాదం జరిగితే ఎదుర్కొనే సత్తా లభి స్తుందన్నారు. జెడ్పీ సీఈఓ సత్యనారాయణ, ఆర్డీఓ రమణ, ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్‌కుమార్, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ జహీద్ ఖాన్, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మొహమ్మద్ ఇస్లాం, ప్లాంట్ మేనేజర్ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ సురేంద్ర ఆనంద్, డీపీఆర్‌ఓ పి.రవి, డీఎం అండ్ హెచ్‌ఓ శాంతి ప్రభ, తహసీల్దార్ మురార్జీ, అగ్ని మాపక అధికారి ఏసుబాబు పాల్గొన్నారు.



ఫిషింగ్ హార్బర్‌పేట నుంచి పునరావాసానికి తరలింపు



మాక్ డ్రిల్ పూర్తయ్యాక కోరమాండల్‌లో మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

గుర్తించిన లోపాలు

- నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నియమించిన స్వతంత్ర పరిశీలకులు మాక్ డ్రిల్ పలు లోపాలను గుర్తించారు.
- అమ్మోనియా గ్యాస్ లీకేజీ నియంత్రణలో భాగంగా ఆఫ్ సైట్, ఆన్‌సైట్‌లో ప్రజలను అప్రమత్తం చేసేలా అలారం పని చేయలేదు.
- ప్రమాదం జరిగినప్పుడు కోరమాండల్ వద్ద రోడ్డుపై రాకపోకలు నియంత్రించలేదు.
- గ్యాస్ నియంత్రణలో ఎన్డీఆర్ఎఫ్ ఒక టీమ్‌కు మాత్రమే పరిమితమైంది.
- ఉదయం 9గంటలకు కలెక్టర్ యమర్జెన్సీ కాల్‌కు రెస్పాండ్ కాలేదు. తరువాత కాల్‌కు ఆర్డీఓ స్పందించారు.
- ప్రమాదం జరిగిన తరువాత లెవెల్ 3 సైరన్ మోగలేదు.

ప్రమాదాన్ని ఎదుర్కొన్నారిలా..

- కోరమాండల్ కర్మాగారంలో ఉదయం 8.30 గంటలకు అమ్మోనియా వాయువు లీక్
- 8.30 నుంచి ఉదయం 9గంటల వరకు లీకేజీని అరికట్టేందుకు సిబ్బంది విఫలయత్నం
- 9.00 గంటలకు కలెక్టర్, అధికారులకు సమాచారం చేరవేత. వెంటనే విపత్తుల నియంత్రణ శాఖ అధికారుల అప్రమత్తత
- 9.15గంటల నుంచి 9.30 మధ్య కోరమాండల్ వద్దకు ఆర్డీఓ రమణ, పోలీసు సిబ్బంది, డీఎం అండ్ హెచ్‌ఓ, అగ్నిమాపక సిబ్బంది, ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, కాలుష్య నియంత్రణ శాఖ అధికారుల చేరిక.
- 9.30 నుంచి 10 గంటల వరకు అమ్మోనియా లీకేజీ అరికట్టేందుకు యంత్రాంగం ప్రయత్నం. అమ్మోనియా లీకేజీతో గాఢత ప్రభావం కర్మాగారం కింద ప్రాంతమైన ఫిషింగ్ హార్బర్‌పేటపై పడుతున్నట్టు గుర్తించి అక్కడ నుంచి 220 మంది వాకలపూడి బీసీ కమ్యూనిటీ హాలు వద్దకు తరలింపు
- 10.30 గంటలకు ప్రమాద స్థలానికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ టీమ్. కర్మాగారం సిబ్బందితో కలిసి ట్యాంక్ అవుట్‌లెట్ వాల్వ్, పంప్‌ను వేరు చేసి లీకేజీకి అరికట్టారు.
- 11 గంటలకు కలెక్టర్ కృతికా శుక్లా ఆల్ క్లియర్ సిగ్నల్ ఇచ్చారు.
- 11.30 గంటలకు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నీటి ఎద్దడిని నివారించండి

కలెక్టర్ శుక్లా

అమలాపురం రూరల్: తూర్పు, మధ్య డెల్టాలలో రబీ సాగుకు నీటి ఎద్దడి రాకుండా సీలేరు నుంచి అదనపు జలాలను విడుదల చేయాలని, డెల్టా కాలువలలో పూడికతీతకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డిని కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు. సీఎస్ గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ శుక్లా, జేసీ ధ్యానచంద్ర, డీఆర్వో సీహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి ఎద్దడి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే వివిధ డ్రైనేజీలపై 42 క్రాస్‌బండ్లు నిర్మించి మోటార్లు, ఆయిల్ ఇంజిన్ల ద్వారా నీటిఎద్దడి ఉన్న సాగు క్షేత్రాలకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. సమావేశంలో సీపీవో వెంకటేశ్వర్లు, డీఎంఅండ్‌హెచ్‌వో ఎం.దుర్గారావు దొర, ఐసీడీఎస్ పీడీ సత్యవాణి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి భీమేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి సీహెచ్‌వీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

15 నాటికి భూముల రీ సర్వే

48 గ్రామాలలో రెండో దశలో జరుగుతున్న భూముల రీ సర్వేకి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ మార్చి 15 నాటికి పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.సాయిప్రసాద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు కమిషనర్ సిద్ధార్థ జైన్ అమరావతి నుంచి జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష రీ సర్వేలోని పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జేసీ ధ్యానచంద్ర మాట్లాడుతూ భూయజమానుల రికార్డులను తప్పులు లేకుండా సిద్ధం చేయాలన్నారు. స్వామిత్వ పథకం ద్వారా జరుగుతున్న గ్రామ కంఠాల సర్వేని వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో మొదటి దశ రీ సర్వేలో 66 గ్రామా లలో 43 గ్రామాలకు సంబంధించి భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. రెవెన్యూ సిబ్బంది మ్యుటేషన్లు, క్లాసిఫికేషన్లు చేపట్టాలని సూచించారు. ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్ సహాయ సంచాలకులు సర్వే బృందాలు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డు సహాయ సంచాలకులు గోపాలకృష్ణ, లంక భూములు సర్వేయర్ ప్రసాదు, సెక్షన్ సూపరింటెండెంట్ రమణకుమారి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా, జేసీ ధ్యానచంద్ర, డీఆర్వో సత్తిబాబు

ఎమ్మెల్సీ ఎన్నికలకు ముగ్గురు నామినేషన్లు

కాకినాడ సిటీ: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికకు సంబంధించి గురువారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో నామినేషన్ల సంఖ్య నాలుగుకు చేరింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కుడుపూడి సూర్యనారాయణరావు నామినేషన్ ఇప్పటికే దాఖలు చేయగా గురువారం టీడీపీ తరఫున కడలి సాయిదుర్గ నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అంబటి కోటేశ్వరరావు, ఇంత సంతోషం నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నామినేషన్ల స్క్రూటినీ నిర్వహించనున్నారు.

'ఈనాడు' రాతలపై ఆగ్రహ జ్వాలలు



సీతంపేటలో ఈనాడు దినపత్రిక ప్రతులను దహనం చేస్తున్న ఎంపీ భరత్‌రామ్, నాయకులు



ఆదుర్రులో ఈనాడు ప్రతులను కాల్చి వేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు, పార్టీ శ్రేణులు



శంఖవరంలో ఈనాడు పత్రికలను తగులబెడుతున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్, కార్యకర్తలు

- జర్నలిజం విలువలకు తిలోదకాలిస్తోందంటూ నిరసన
- వైఎస్సార్ సీపీ నేతల ఆధ్వర్యంలో పత్రిక ప్రతుల దహనం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపైనా, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపైనా తప్పుడు రాతలు రాస్తున్నారంటూ 'ఈనాడు' దినపత్రిక ప్రతులను వైఎస్సార్ సీపీ నేతలు దహనం చేశారు. రాజమహేంద్రవరంలోని సీతంపేటలో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ నేతృత్వంలో ఈ నిరసన సాగింది. జర్నలిజం విలువలకు తిలోదకాలిస్తూ నవ్వులపాలయ్యేలా ఈనాడు యాజమాన్యం వ్యవహరిస్తోందని వారు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నగర వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, పాలిక శ్రీను, గుర్రం గౌతమ్, మజ్జి అప్పారావు, పోలు విజయలక్ష్మి, డాక్టర్ అనుసూరి పద్మలత, అరిగెల బాబు, కట్టా వెంకటేష్, సుంకర అంజిబాబు, సాయి బాబా, గణేష్ పాల్గొన్నారు.

కట్టుకథలను నిరసిస్తూ...

మామిడికుదురు: వైఎస్సార్ సీపీపైన, ఆ పార్టీకి చెందిన నాయకులపైన కట్టుకథలు రాస్తున్న ఈనాడు వైఖరిని నిరసిస్తూ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గురువారం ఆదుర్రులో ఈనాడు ప్రతులను దహనం చేశారు. గ్రామ పంచాయతీకి సమీపంలో ప్రధాన రహదారిపై ఈనాడు వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు.

టీడీపీ నేత పట్టాభికి సంబంధించిన పాత ఫొటోలను ప్రచురించి ప్రజలను తప్పుదారి పట్టించడం ఈనాడు దిగజారుడు తనానికి నిదర్శనమని ఎమ్మెల్యే చిట్టిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈనాడు తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో పార్టీ నేతలు కొమ్ముల రాము, గెడ్డం మహాలక్ష్మమ్మ, కుసుమ శ్రీధర్, జక్కంపూడి వాసు, పితాని సురేంద్ర, కాండ్రేగుల బాబి, కుడుపూడి రామారావు, నాగాబత్తుల శ్రీకృష్ణ, గనిశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

శంఖవరంలో..

శంఖవరం: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే ఈనాడు పత్రిక కట్టుకథలు అల్లుతోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. శంఖవరంలో ఎమ్మెల్యే కార్యకర్తలతో కలసి గురువారం ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షానికి కొమ్ముకాసే ఈనాడు పత్రిక రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లుతోందన్నారు. పట్టాభిని కొట్టారంటూ ఈనాడులో ప్రచురించి అభాసుపాలయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. రెండేళ్ల కిందటి ఫొటోలతో తప్పుడు కథనాన్ని ప్రచురించడంపై సోషల్ మీడియాల్లో కూడా ఉతికి ఆరేశారన్నారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడానికి, వైఎస్సార్ సీపీని దెబ్బతీయడానికి తప్పుడు కథనాలు ప్రచురించే స్థాయికి ఈనాడు దిగజారిపోవడం సిగ్గు చేటన్నారు. పట్టాభిపై దాడి జరగనప్పటికీ ఫిర్యాదు చేస్తే దాడులు చేస్తారా అంటూ మాజీ సీఎం చంద్రబాబునాయుడు అగ్రహం వ్యక్తం చేసినట్టు, నా భర్త ప్రాణాలకు ముప్పు ఉందంటూ పట్టాభి భార్య చందన వాపోతున్నట్టు మరో వార్తనూ....ఇలా తప్పుడు వార్తలు ప్రచురించి పాఠకులను తప్పుదోవ పట్టించిందని ఈనాడు తీరును విమర్శించారు. 18 ఎమ్మెల్సీ స్థానాలకు 11 బీసీలకు కేటాయించడంతో వైఎస్సార్ సీపీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ప్రశంసలను చూసి ఓర్వలేక టీడీపీ ఈ ఘనకార్యానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎంపీపీ పర్వత రాజుబాబు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సెమీస్ దశలో జాతీయ వుమెన్ సీనియర్స్ హాకీ పోటీలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న జాతీయ వుమెన్ సీనియర్స్ హాకీ చాంపియన్ షిప్ పోటీలు గురువారం సెమీస్ దశకు చేరుకున్నాయి. మొదటి క్వార్టర్ ఫైనల్స్‌లో ఒడిశా, మహారాష్ట్ర జట్లు పోటీ పడ్డాయి. ట్రై బేకర్ కాగా పెనాల్టీ షూట్స్‌లో రెండు జట్లు చెరో మూడు గోల్స్ చేశాయి. మరో అవకాశం ఇవ్వగా మహారాష్ట్ర గోల్ చేయగా, ఒడిశా చేయలేకపోయింది. దీంతో మహారాష్ట్రను విజేతగా నిర్ణయించారు. రెండో క్వార్టర్ ఫైనల్స్‌లో మధ్యప్రదేశ్, కర్నాటక జట్లు పోటీ పడ్డాయి. మధ్యప్రదేశ్ 6-0 స్కోర్‌తో గెలిచింది. మూడో మ్యాచ్‌లో జార్ఖండ్, పంజాబ్ జట్లు తలపడ్డాయి. జార్ఖండ్ 2-0 స్కోర్ తేడాతో విజయం సొంతం చేసుకుంది. నాలుగో మ్యాచ్‌లో హర్యానా, బెంగాల్ జట్లు పోటీ పడ్డాయి. 5-0 స్కోర్‌తో హర్యానా గెలిచింది. గురువారం జరిగిన మ్యాచ్‌లను హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్ రాయ్, కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారి పీటర్, టోర్నమెంట్ కో-ఆర్డినేటర్ వి.రవిరాజు, పరిశీలకుడు భూపేంద్రసింగ్, డైరెక్టర్ మహేష్, విక్రమ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రవిరాజు మాట్లాడుతూ శుక్రవారం హర్యానా-మహారాష్ట్ర మధ్య మొదటి సెమీఫైనల్స్, జార్ఖండ్-మధ్యప్రదేశ్ మధ్య రెండో సెమీఫైనల్స్ జరుగుతాయని తెలిపారు.



ఒడిశా- మహారాష్ట్ర జట్ల మధ్య సాగిన మ్యాచ్

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశానికి 27 వరకు అవకాశం

రాయవరం: పదో తరగతి చదివి, ఇంటర్మీడియెట్‌లో చేరకుండా ఉన్న వారికి ఓపెన్ స్కూల్‌లో ప్రవేశానికి ఈ నెల 27వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశముందని ఇంటర్మీడియెట్ బోర్డు డీవీఈవో ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. దగ్గర్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చునన్నారు.

అదనపు సబ్జెక్టుకు రూ.200
టీవోసీ ఫర్ ప్రతీ సబ్జెక్టుకు రూ.200
పరీక్ష ఫీజు:

ఎగ్జామినేషన్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.5 ప్రతీ సబ్జెక్టుకు ఎగ్జామినేషన్ ఫీజు రూ.145 ప్రతీ సబ్జెక్టుకు, ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.5 ప్రతీ సబ్జెక్టుకు, ప్రాక్టికల్ ఫీజు రూ.95 ప్రతీ సబ్జెక్టుకు.

ఫీజులు ఇలా..

వివరం	జనరల్	కన్సెషన్ కేటగిరీలు
రిజిస్ట్రేషన్ ఫీజు	రూ.200	రూ.200
అడ్మిషన్ ఫీజు		
ఐదు సబ్జెక్టులకు	రూ.1,400	రూ.1,100
మైగ్రేషన్ కమ్ టీసీ	రూ.200	రూ.200
లేట్ ఫీజు	రూ.500	రూ.500
మొత్తం	రూ.2,300	రూ.2000

బ్రిడ్జి రెయిలింగ్‌కు ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

అల్లవరం: మలికిపురం మండలం గూడపల్లి గ్రామానికి చెందిన దూది నాగశంకరగణేష్ (32) బోడసకుర్రు-పాశర్లపూడి బ్రిడ్జి రెయిలింగ్‌కు బుధవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం లిక్కర్ గొడాములో ప్రైవేటు ఏజెన్సీ అయిన సీటెల్‌లో ఎగ్జిక్యూటివ్‌గా నాలుగేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. బుధవారం విధులు ముగించుకుని ఓ థియేటర్‌లో ఫస్ట్ షో సినిమా చూశాడు. అక్కడి నుంచి తన మోటారు సైకిల్‌పై ఇంటికి వెళ్తూ రాత్రి పది గంటల సమయంలో బోడసకుర్రు తొమ్మిదో పిల్లర్ వద్ద రెయిలింగ్‌కు, మెడకు భారీ తాడు కట్టుకుని ఒక్కసారిగా దూకేశాడు. మృతుడి మెడ దాదాపుగా కట్ అయి, శరీరం వేలాడుతూ వైనతేయ నదిలో నీటిని తాకుతూ ఉంది. ఉరి వేసుకున్న తీరును బట్టి మృతుడి పై నుంచి దూకేశాడని పోలీసులు నిర్ధారించారు. బోడసకుర్రు బ్రిడ్జిపై నుంచి శవం వేలాడుతూ ఉండడాన్ని గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మత్స్యకారుల సహకారంతో పడవలో వేసుకుని పోలీసులు, మృతదేహాన్ని ఒడ్డుకి చేర్చారు. సీఐ వీరబాబు, ఎస్సై శ్రీనునాయక్‌లు మృతదేహాన్ని పరిశీలించి అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు పశ్చిమగోదావరి జిల్లా తూర్పు విప్పర్రు గ్రామానికి చెందిన యువతిని రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాడు.

వీరికి ఒక బాబు పుట్టాడు. రెండు రోజుల క్రితమే మృతుడి భార్య తన బాబుతో ఇంటికి వచ్చింది. ఇంతలో గణేష్ ఆత్మహత్యకు చేసుకోవడంపై కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడనే కోణంలో పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై తెలిపారు.



మృతదేహాన్ని పడవలోకి దించుతున్న కానిస్టేబుల్, మత్స్యకారుడు

ఉరి వేసుకుని వివాహిత మృతి

కొత్తపేట: భర్త మద్యానికి బానిసవడంతో మనస్తాపం చెందిన రుద్ర రాజేశ్వరి (28) ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక ఎస్సై వి.మణికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపేట మండలం బిళ్లకుర్రు సత్తెమ్మకాలనీకి చెందిన రుద్ర వెంకటనారాయణకు, వాడపాలెం గ్రామానికి చెందిన కుప్పాల శివరామప్రసాద్ కుమార్తె రాజేశ్వరికి ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. వెంకటనారాయణ కొబ్బరిలోడు ఎగుమతి పనిచేస్తుంటాడు. అతను తాగుడుకు బానిసయ్యాడు. తాగుడు మానాలని ఎన్నిసార్లు చెప్పినా మానకపోవడంతో తరచూ గొడవలు పడుతున్నారు. భర్త తీరుపై భార్య రాజేశ్వరి తీవ్ర మనస్తాపం చెంది గురువారం వంటగదిలో తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పక్క పోర్షన్లో నివాసం ఉంటున్న బంధువులు చూసి భర్తకు సమాచారం ఇచ్చారు. అతనిచ్చిన సమాచారం మేరకు మృతురాలి తండ్రి కుప్పాల శివరామప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై మణికుమార్ తెలిపారు.

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానము
అయినవిల్లి గ్రామం మరియు మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆర్.సి.నెం.ఎ1/18/2023 తేది.23-02-2023

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం మరియు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానమునకు అవసరమైన [illegible] ... ఒక సంవత్సర కాలమునకు (ఉన్నతాధికారులు ఎంత కాలమునకు అనుమతించబడునో అంత కాలమునకు మాత్రమే పరిగణలోకి తీసుకొనబడును) అనగా ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు సప్లై కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ నిర్వహించబడును. ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ కొరకు www.eprocurement.gov.in/ http://tender.apeprocurement.gov.in ద్వారా లాగిన్ అయి apendowments Department నందు Circle Sri Vighneswara Swamy Temple, Inavilli లో ది.23-02-2023 రాత్రి గం.10.00 నుండి ది.10-03-2023 మ.గం.12.00 వరకు బిడ్ సమర్పించవచ్చును.

చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు సం/- కార్యనిర్వాహణాధికారి
9491000203/9491007474



FLAT FOR SALE

■ 2BHK Deluxe Flats Near 4th Bridge, Kanthamuru, RJY, With all Amenities. 100% Vastu, Loan Available Ph : 9390116370, 8686670009 [HA-936]

PLOT FOR SALE

■ స్థలం అమ్మకం. కొంతమూరు శానిటోరియమ్ స్కూల్ ప్రక్కన, 2 రోడ్ల కార్నర్ బిట్, 366 చ॥గ॥ స్థలం. రీజనబుల్ రేట్‌కే అమ్మబడును. 94401 79277 [R-5667]

■ రాజమండ్రిలో లాలాచెరువు క్వారీరోడ్డు మార్గంలో రోడ్డు ఫేసింగ్ ఉత్తర ఫేసింగ్ సర్వే నెం.177/2 లో 127 గజాలు కమర్షియల్ బిట్ అమ్మకంనకు కలదు. ✆ : 84999 87365 / 94926 46868 [R- 5656]

■ కాకినాడ, వాకలపూడి జిల్లా పరిషత్ స్కూల్ ఎదురు రోడ్డులో దక్షిణం 155 అ॥లు, పడమర 63 అ॥లు రెండ్లు రోడ్లు కార్నర్ స్థలం 1050 చ॥గ॥లు అమ్మకం. Cont : P.A. స్వామి, సెల్ : 98481 07949 [R-209]

TO-LET

■ కడియంపూడి నుండి 5 కి.మీ. దూరంలో రైస్ మిల్లులకు మరియు ఇతర గొడౌన్లకు అనుకూలం. 4227 Sft. & 40 KV Power మరియు అగర్బత్తి ఫ్యాక్టరీ గలది లీజు / అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ : 88853 56004 [R-438]



■ We Release your pledged gold బంగారం బ్యాంకుల్లో ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5668]

BUSINESS OFFER

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058 [H-792938]

■ పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లి పేమెంట్, ఫోన్ : 94919 96566. [H-793571]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1197749]

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999 [B-6047]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786685]

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 9603055647, 7995392747 [G-11]



■ రాజమండ్రి రెడీమేడ్ గార్మెంట్సు షాపులో పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ కావలెను. సంప్ర॥ 90523 81026 [R-5621]

■ HDFC Bank (SVS Associates) రాజమండ్రి పరిధిలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన Telecallers and Field Executives కావలెను. Qly. Inter ఆపైన, జీతం - 10 వేలు + Incentives Contact : ✆ : 90594 97525 [R-4604]

■ గల్ఫ్ అర్జెంట్ రిక్రూట్‌మెంట్, సౌది, ఖతార్, బెహరాన్, మస్కట్, దుబాయ్‌లలో పనిచేయుటకు L/H డ్రైవర్స్ హెల్పర్స్, పాస్‌పోర్ట్ తప్పనిసరి LIC: B-0473/MUM/Part/1000+/5/8502/2009 ✆ : 94945 60315 [R-436]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781838]

■ జాబ్స్ : సెక్యూరిటీ గార్డులు, డ్యూటీ : 8 గంటలు. Salary : 10,000/- + PF + ESI కలదు. సంప్ర ✆ 88977 16399, 90005 61353 [B-903]

■ SBCo కంపెనీలో East Godhavari లో పనిచేయుటకు 50 మంది స్త్రీ/పు॥ కావలెను. అర్హత: 10th, Inter, Degree Diploma- P/F శిక్షణ కాలంలో 9000 తరువాత 25000 సంపాదించుకోవచ్చు. ఇంటర్వ్యూ ఈ రోజు రేపు. 9010420209. [WA-6481]

■ కాకినాడ, ఉప్పాడ పరిసర ప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం. సంప్ర॥ 9100450245, 7386285004 [G-781777]

■ హైదరాబాద్‌లోని ఓల్డేజ్ హోం కొరకు రెసి॥ లేడీ కేర్‌టేకర్స్, రెసి॥ వంటవారు (వ. 35-40) & ఆయాలు కావలెను. మంచి జీతం, ఫ్రీ వసతి+ భోజనం. ఫోన్ : 9700006699, 7981467036 [H-793518]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, Rmp Dr. Q-5th-డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. ఫోన్ : 7995365999 [HA-1030]

■ ప్రముఖ బ్యాంక్‌లో జనరల్ షిఫ్ట్ పనిచేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 26 Days, ప్రదేశం:రాజమండ్రి, ధవళేశ్వరం, జగ్గంపేట, పెద్దాపురం. సామర్లకోట ✆ 91826 46763 [B-922]

■ విజయవాడ గుంటూరులోని శ్రీమంతుల ఇండ్లలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ, మగ స్టాఫ్ కావలెను. జీ: 15,000/- 25,000/- ఫ్రీ ఫుడ్ + రూమ్. సం॥ 6309095202, 7337313353 [G-781875]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190579]

■ లేపాక్షి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074 [HA-1019]

■ ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ మరియు ఫైనాన్స్ అండ్ చిట్‌ఫండ్ కంపెనీలో అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, రికవరీ ఏజెంట్స్ కావలెను. జీతం: 22000/- ఆపైన, రూమ్ + భోజనం ఫ్రీ. ఫోన్ : 9985784184 [H-778971]

■ స్మార్ట్ ఎమర్జెన్సీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఫిజియోథెరపిస్ట్, నర్సింగ్, (GNM / BSC) ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, (MLT, DMLT, BSC) రిసెప్షనిస్టులు (డిగ్రీ), ఆయాలు, వార్డ్‌బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, (Male / Female) కావలెను. శీలం సూకరాజు కాంప్లెక్స్ రోడ్, HP పెట్రోలు బంకు ప్రక్కన, షల్టాన్ హోటల్ దగ్గర, RJY. ✆ : 76750 68898 9441163237 [R-5593]

■ తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి, కొంతమూరు, మురుముళ్ల, అమలాపురం, తాళ్లపూడి మెడ్‌ప్లస్ ఫార్మసి కంపెనీ మెడికల్ షాప్ లో పనిచేయుటకు ఫార్మాసిస్ట్ (PCI కలిగిన) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్ లో అనుభవం కల పురుషులు కావలెను. (SSC-Degree) ఫోన్: 8498062397, 7660005077, [HA-732]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 6-12-5/1, II అంతస్తు, ఓరుగంటి వారి వీధి, కోటిపల్లి బస్ స్టాండ్ ఎదురుగా, ఇన్నీస్ పేట, రాజమహేంద్రవరం-533101, తూర్పుగోదావరి జిల్లా (ఆం.ప్ర)

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

కంపెనీల చట్టం, 2013 క్రింద నమోదైన కంపెనీ అయిన మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడుతూ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం అయినది మరియు NCLT BENCH-II, చెన్నై, తేది : 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందినది) మరియు ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్చుకునేందుకు అనుమతి పొందినది (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది : 30.11.2022) మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేసేందుకు ఆర్‌బిఐ వద్ద కూడా నమోదైనది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉన్నది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ గ్యారంటార్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణ సహాయాన్ని వినియోగించుకున్నారు. రుణ సహాయాన్ని వినియోగించుకున్నప్పటికీ, రుణగ్రహీతలు/ గ్యారంటార్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాల తిరిగి చెల్లింపులో పలు మార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది, దాని వలన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుని SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీల నాడు డిమాండ్ నోటీసులు జారీ చేసి, నోటీసులు అందిన తేదీ నుండి అరవై రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైనవాటితోపాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ గ్యారంటార్లు/ తనఖా పెట్టిన వ్యక్తులను కోరారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

క్ర.సం	రుణగ్రహీత (ల)/సహ-రుణగ్రహీత (ల) / గ్యారంటార్ (ల) పేరు	NPA తేది / రుణ మొత్తం	డిమాండ్ నోటీస్ తేదీ / బకాయి మొత్తం
2	లోన్ అకౌంట్ నం.RAZOLTF1903210003 రుణగ్రహీత: యనమండ వెంకట రమాదేవి భర్త లక్ష్మీ భాస్కర రాజు, కోకోనట్ బిజినెస్, డి.నం.3-215, దుర్గమ్మ దేవాలయం సమీపాన, గుడిముల కండ్రిక-533251, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. గ్యారంటార్లు: 1) యనమండ లక్ష్మీ భాస్కర రాజు తండ్రి వెంకట రాజు కోకోనట్ బిజినెస్, డి.నం.3-215, దుర్గమ్మ దేవాలయం సమీపాన, గుడిముల కండ్రిక-533251, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. 2) కలిదిండి వెంకట రామ రాజు తండ్రి సూర్యనారాయణ రాజు, కోకోనట్ బిజినెస్, డి.నం.5-76 రాజుల రామాలయం సమీపాన, శృంగవృక్షం-534243, పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 3) కలిదిండి అనసూయ భర్త సూర్యనారాయణ రాజు, గృహిణి, డి.నం. 5-76 రాజుల రామాలయం సమీపాన, శృంగవృక్షం-534243, పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 4) సాగి హరి వెంకట వేణుగోపాల కృష్ణ రాజు తండ్రి అప్పల నరసింహ రాజు, కన్‌స్ట్రక్షన్ బిజినెస్ డి.నం. 1-1-25, సూర్యనారాయణపురం, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా.	31-03-2021 / రూ. 25,00,000/-	29-11-2022 / 29-11-2022 నాటికి రూ.39,07,483/- (ముప్పై తొమ్మిది లక్షల ఏడు వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)
	ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: RAZOLTF1903210003 స్థిరాస్తి షెడ్యూల్ వివరణ: (K.V, రామ రాజు పేరున డాక్యుమెంట్ నం. 251/2019 క్రింద కవర్ చేయబడిన 'B' షెడ్యూల్ ఆస్తి క్రింద ఆస్తి కవర్ చేయబడినది). పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం సబ్-జిల్లా, పాలకోడూరు మండలం, శృంగవృక్షం గ్రామ పంచాయతి మరియు R.S.No. 389/9 చే కవర్ చేయబడిన గ్రామ ఖాతాలు, డి.నం. 5-76, 321 చ.గ లేదా 268 చ.మీ.లో టైల్డ్ హౌస్ కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు: పి.శివ రామరాజుకు చెందిన గోడ...58.5 అడుగులు, దక్షిణం: వేంద్ర రోడ్... 47.8 అడుగులు, పశ్చిమం: ఉమ్మడి మార్గం...57.4 అడుగులు, ఉత్తరం: కొంత విస్తీర్ణానికి 'A' షెడ్యూల్ క్రింద ఆస్తి కవర్ చేయబడినమరియు కొంత విస్తీర్ణానికి ఎస్. అప్పల రాజు మరియు సిహెచ్. రాధాకృష్ణ సైట్...52.3 అడుగులు		

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు/ లేదా వారి గ్యారంటార్లను (వర్తించు విధంగా) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టిన వ్యక్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తులపైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ రుణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

తేది: 23.02.2023, ప్రదేశం: కోనసీమ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్